నారుమడిలో సస్యరక్షణ చేపట్టాలి

- విత్తనాల శుద్ధి తప్పనిసరిగా చేయించాలంటున్న వ్యవసాయాధికారులు
- నాణ్యమైన విత్తనాలను వాడాలి
- వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరి పాటించాలి



నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్న వరినారు

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 16 : వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో నియోజకవర్గంలో రైతులు దుక్కులు దున్ని విత్తనాలు విత్తే పనుల్లో నిమగ్నమయ్యారు. అలాగే, రైతులు వరినాట్లు వేసేందుకు నారుమడులను కూడా సిద్ధం చేసుకుంటున్నారు. వరినారుమడులను పోసేందుకు చర్యలు చేపట్టారు. కొన్నిచోట్ల తూకంపోసి నారు వేసేందుకు పొలాలను సిద్ధం చేస్తున్నారు. వరిపంటలను సాగుచేస్తున్న రైతులు, వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. వరిపంటలో సరైన సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక లాభాలుగడించవచ్చునని అంటున్నారు. తూకం పోసినప్పటి నుంచి పంట చేతికందే వరకు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటిస్తే బాగుంటుందని సూచిస్తున్నారు. జూలై మొదటి వారంలో వరినాట్లు వేసేందుకు రైతులు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. వర్షాకాలం సీజన్‌లో వరినారు వేసేరైతులు ముందుగా మేలురకమైన విత్తనాలు ఎంచుకోవాలి. మొలకశాతం ఎక్కువగా ఉన్న విత్తనాలను చూసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసేముందు రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి, కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదును భద్రపర్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఎకరానికి 25కిలోల విత్తనాలు..

- ప్రతి ఎకరానికీ 25కిలోల మేలురకం విత్తనాలను ఎంచుకోవాలి. కిలో విత్తనాలకు కార్బండిజిమ్ 2.5గ్రాములు లేదా సూడోమోనస్ పది గ్రాములతో విత్తన శుద్ధి చేపట్టాలి.
- నారుపోసేందుకు ఎంచుకున్న విత్తనాలను ముందుగా మొలకశాతం ఎంచుకున్న విత్తనాలను ముందుగా మొలకశాతం పరీక్షించుకోవాలి.
- దమ్ము చేసి నారుమడి పోసుకునేందుకు ముందుగా విత్తనాలను నీటితో 24గంటలు నానబెట్టాలి.
- 24గంటల తరువాత విత్తనాలను తీసి బస్తాలోకి ఎత్తాలి. కనీసం మూడురోజుల తర్వాత గాని మొలకరాదు.
- మొలకొచ్చిన విత్తనాల్ని ముందుగా సిద్ధం చేసుకున్న నారుమడిలో చల్లాలి. ముందుగా నారుమడిలో భూ పరీక్షల్లో తేలిన అవసరంమేరకు జింక్, కాంప్లెక్స్ ఎరువులు వేయాల్సి ఉంటుంది.

ఎకరానికి ఐదుసెంట్ల నారు..

- నారు పోసుకునే సాగు భూమిని సారవంతంగా చేసుకోవాలి. ఎకరానికి సరిపడా నారు కావాలంటే ఐదు సెంట్లలో నారు పోసుకుంటే సరిపోతుంది.
- సార్వా కోతతో నేలలో ఉండిపోయిన దుబ్బులను తొలగించాలి. మడిలో సరిపడా నీరు పెట్టి దమ్ము చేయాలి.
- నారుమడిలో నీరు నిలువకుండా చూసుకోవాలి.
- 25 నుంచి 30రోజుల నారును మాత్రమే నాటుకునేందుకు ఎంచుకోవాలి.

సస్యరక్షణ చర్యలు తప్పనిసరి..

- నారులో కలుపు నివారణకు నామినిగోల్డ్ మందును 5సెంట్లకు పదిమిల్లీలీటర్ల చొప్పున నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- విత్తనాలు చల్లే ముందు యూరియా రెండుకిలోలు వేయాలి దమ్ములో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌రూపంలో భాస్వరం ఆరుకిలోలు వేయాలి
- విత్తనాలు చల్లేముందు 5సెంట్ల నారుమడికి రెండు కిలోల యూరియా వాడాలి
- నారుమడి 12 నుంచి 14రోజుల వయస్సులో మరో రెండుకిలోల యూరియా చల్లాలి.

సరైన జాగ్రత్తలు పాటించాలి

వర్షాకాలం సీజన్‌లో వరినారును సాగుచేసుకునే రైతులు ప్రభుత్వ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలి. నారు వేసేవారు ముందుగా వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలి. వరినారు వేయాలనుకునే రైతులు ముందుగా మేలురకం విత్తనాలు ఎంచుకోవాలి. ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో అందజేస్తున్న విత్తనాలు కొనుగోలు చేయాలి.

- వరప్రసాద్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయాధికారి

కళాజాత బృందం అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం ఉష

ఆర్టీసీతో సురక్షిత ప్రయాణం

షాద్‌నగర్‌టౌన్, జూన్ 16: ఆర్టీసీ బస్సుల్లో ప్రజలకు సురక్షిత ప్రయాణం ఉంటుందని షాద్‌నగర్ ఆర్టీసీ డీఎం ఉష అన్నారు. షాద్‌నగర్ బస్టాండ్ ఆవరణలో ఆదివారం ఆర్టీసీ పథకాలపై కళాజాత బృందం అవగాహన కల్పించింది. ఈ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం ఉంటుందని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి గమ్యస్థానాలకు చేరవేస్తామన్నారు. అనంతరం ఆర్టీసీతో ప్రజలకు కలిగే లాభాలను వివరిస్తూ ప్రైవేట్ వాహనాలతో కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, ఎంఎఫ్ నాగులు, అర్జున్, వెంకటేశ్, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం

స్వామివారిని దర్శించుకుంటున్న బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 16 : మండలంలోని పిగ్లీపూర్ గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కల్యాణం కనుల పండువగా జరిగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్‌భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మల ఉత్తేజ్‌యాదవ్, బాటసింగారం మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి లతశ్రీగౌరీశంకర్, జాఫర్‌గూడ మాజీ సర్పంచ్ లావణ్యారాధాకృష్ణయాదవ్, ఇబ్రహీంపట్నం మార్కెట్‌కమిటీ మాజీ అధ్యక్షుడు మంగా వెంకటేశ్, బాటసింగారం రైతు సేవా సహకార సంఘం మేనేజర్ ఐలేశ్‌యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మల ఉత్తేజ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు నవీన్‌యాదవ్, పరమేశ్‌యాదవ్, కమిటీ సభ్యులు ప్రభుదేవ్, శివకుమార్‌యాదవ్, వెంకటేశ్, పరశురాంయాదవ్, వంశీనాథ్‌రెడ్డి, బాలకృష్ణ, రాము, పవన్‌యాదవ్, సాయికృష్ణయాదవ్ పాల్గొన్నారు.

కుమ్మర సంఘం అధ్యక్షుడిగా శ్రావణ్‌కుమార్

యాచారం, జూన్ 16 : నియోజకవర్గ కుమ్మర సంఘం అధ్యక్షుడిగా యాచారం గ్రామానికి చెందిన కొండాపురం శ్రావణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలను తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కుమ్మరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఏపీఎంను సస్పెండ్ చేయాలి

షాబాద్, జూన్ 16 : మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు గురిచేసిన దరిగూడ మండల ఏపీఎం రామస్వామిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీవోఏల సంఘం జిల్లా కోశాధికారి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నమాజ్‌కు ఈద్గాల ముస్తాబు

కడ్తాల్, జూన్ 16: త్యాగానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ పండుగకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండల కేంద్రంతో పాటు పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లిం కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలను ముస్తాబు చేస్తున్నారు. సోమవారం ఉదయం 8:30 ప్రార్థనలు ప్రారంభవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ జావిద్, నాయకులు జహంగీర్‌అలీ, యూసఫ్, యూనస్, అనీస్, మొహిన్, అతీక్, షాబాజ్ పాల్గొన్నారు.

దోపిడీల నివారణకు రంగంలోకి యువత

శంషాబాద్ రూరల్, జూన్ 16: శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లిలో ఇటీవల కొంతమంది ఆభరణాలతో పాటు సెల్‌ఫోన్లు దోచుకుపోయారు. అయితే దోపిడీల నివారణ కోసం శంషాబాద్ రూరల్ పోలీసులు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దీంతో గ్రామంలో యువకులు శనివారం అర్ధరాత్రి గ్రామ శివారులోని సీసీకెమెరాలు పరిశీలించారు. అందులో ఇద్దరు వ్యక్తులు మాస్కులు ధరించి కనిపించడంతో గ్రామంలోని యువత 2 గంటల పాటు గస్తీచేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు మాస్కులు ధరించి దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తులను కాపాడుకోవడం కోసం యువత సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చిన్నారులకు తీవ్ర గాయాలు

మణికొండ, జూన్ 16: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలైన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం అల్కాపూర్ రోడ్డులో ఇద్దరు చిన్నారులు సైకిల్‌ను తొక్కుకుంటూ వస్తున్నారు. ఇదే సమయంలో ఓ ఆటోట్రాలీ అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న చిన్నారుల సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు చిన్నారులు రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు చికిత్స పొందుతున్నారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

కార్యవర్గ సభ్యులతో ఏరియా కన్వీనర్ పెంటయ్య

హమాలీ సంఘం నూతన కార్యవర్గం

కడ్తాల్, జూన్ 16: మండల హమాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని పాలశీతలీకరణ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా జనార్దన్, శ్రీను, వెంకటేశ్, రమేశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్, శేఖర్, నందు, రాములు పాల్గొన్నారు.

నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు

బెల్లం పానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

కడ్తాల్, జూన్ 16: నాటుసారా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్ఐ స్వప్న హెచ్చరించారు. ఆదివారం కడ్తాల్ మండలంలోని పల్లెచెల్కతండా, ముద్విన్, ఏక్వాయిపల్లి, మాడ్గుల్ మండల పరిధిలోని నాగిళ్ల గ్రామాల్లోని... గుడుంబా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. దాడుల్లో రెండు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని, 240 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని వారు పేర్కొన్నారు. మొత్తం మూడు కేసులు నమోదు చేసి, ఒకరిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో సరూర్‌నగర్ ఎస్ఐ శంకర్, సిబ్బంది అధికారులు శంకర్, సురేశ్ పాల్గొన్నారు.

అమ్డాపూర్ నుంచి శ్రీరాంనగర్ వరకు కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులు

బీటీ రోడ్డు పనులు షురూ

మొయినాబాద్, జూన్ 16 : అసెంబ్లీ ఎన్నికల ముందు గత ప్రభుత్వం నూతన బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయగా, ఆదివారం బీటీ రోడ్డు పనులు ప్రారంభం అయినాయి. మండల పరిధిలోని అమ్డాపూర్ నుంచి శ్రీరాంనగర్ గ్రామం వరకు 4.5 కిలో మీటర్ల దూరం ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా మార్చడం కోసం గత ప్రభుత్వం రూ.6.90 కోట్ల నిధులు మంజూరు చేసింది. గతంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న సబితారెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు శంకుస్థాపన చేశారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడం.. కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో ఆ రోడ్డు పనులు చేయడానికి కొంత బ్రేక్ పడింది. పనులు మొదలు పెడుదామనే సమయంలో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రావడంతో అధికార యంత్రాంగం ఎన్నికల విధుల్లో బిజీగా ఉండి పోయారు. ఎన్నికల అనంతరం ఎట్టకేలకు బీటీ రోడ్డు పనులను మొదలు పెట్టించారు. దీంతో అమ్డాపూర్, శ్రీరాంనగర్ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభం

కడ్తాల్, జూన్ 16: ఇటీవల కురిసిన వానలకు మండలంలోని మక్తమాదారం-నేదునూర్ రహదారి దెబ్బతిన్నది. ఈ మేరకు ఆదివారం మక్తమాదారం గ్రామం మాజీ సర్పంచ్ యాట నర్సింహ స్థానిక నాయకులతో కలిసి తన సొంత నిధులతో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తమాదారం నుంచి నేదునూర్ వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీగా మార్చడానికి త్వరలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, శబుద్దీన్, నర్సింహ, ధనరాజ్, కృష్ణ పాల్గొన్నారు.

కడ్తాల్: రోడ్డు మరమ్మతులను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ యాట నర్సింహ

ఆగస్టు 15లోపు రుణమాఫీ చేయాలి

మొయినాబాద్, జూన్ 16 : రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఆగస్టు 15వ తేదీ లోపు రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సజ్జన్‌పల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మొయినాబాద్ మండల కౌన్సిల్ సమావేశం సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ లోపు ఎన్నికల ముందు రైతులు తీసుకున్న రుణాలను ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని అన్నారు. జీవో నంబర్ 1 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు అమ్మరాదని నిబంధనలు ఉన్నా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఇష్టానుసారంగా పుస్తకాలు అమ్ముతున్నారని చెప్పారు. అధిక ఫీజులు వసులు చేస్తూ దోపిడీ చేస్తున్న పాఠశాలల యాజమాన్యంపై విద్యా శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఏఐటీయూసీ జెండాను కూల్చిన వ్యక్తులను అరెస్టు చేయాలి

అజీజ్‌నగర్ గ్రామంలో ఏఐటీయూసీ జెండాను కూల్చిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. అజీజ్‌నగర్ గ్రామంలో ఈ నెల 15వ తేదీన ఏఐటీయూసీ జెండా దిమ్మను నిర్మిస్తే గుర్తు తెలియని దుండగులు అదే రోజు రాత్రి దిమ్మను కూల్చి వేశారని చెప్పారు. పోలీసులు దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఏఐటీయూసీ మండల మండల కార్యదర్శి బోనాల ప్రభాకర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల మంజూల, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రఘు, నారాయణ, మండల సహాయ కార్యదర్శి వెంకటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎండీ జలీల్, నారాయణగౌడ్, ఏడీ జహంగీర్, శ్యామ్‌సుందర్, మంగళి నర్సింహులు, కె.రాములు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జంగయ్య

కుమ్మరుల అభివృద్ధికి కృషి చేయాలి

శంషాబాద్ రూరల్, జూన్ 16: కుమ్మరి కులస్తుల అభివృద్ధి కృషి చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం శంషాబాద్ పట్టణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జయంత్‌రావు మాట్లాడుతూ కుమ్మరుల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. శంషాబాద్ మండల కుమ్మ రి సంఘం అధ్యక్షుడిగా కొన్నమొల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అర్జున్, ఉపాధ్యాక్షుడిగా మహేశ్‌బాబు, యూత్ అధ్యక్షుడిగా శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షుడిగా కుమ్మరి నరేశ్, ప్రధాన కార్యదర్శిగా బి.కుమార్, సలహాదారుడిగా దేవేందర్‌లతో పాటు పలువురుతో కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, స్థానిక కౌన్సిలర్ కొన్నమొల్ల భారతమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌రావు



చేవెళ్ల రూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

షాబాద్ : హైతాబాద్ లో సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

అపూర్వం.. ఆత్మీయ సమ్మేళనం

చేవెళ్ల రూరల్, జూన్ 16 : చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఆదివారం దేవునిఎర్రవల్లి గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో సమావేశం నిర్వహించుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సమ్మేళనానికి హాజరైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు మాణిక్యం, రవీందర్, ఎ.మల్లేశ్‌కుమార్, మల్లేశ్, బి.కృష్ణ, విఠల్‌కుమార్, ఎస్.రాజేశ్వర్‌రెడ్డి, ఎస్.శేఖర్ రెడ్డి, బి.అనిల్‌కుమార్, సీహెచ్.కుమార్, పి.వెంకటేశ్, బి.ప్రదీప్‌కుమార్, ఉపాధ్యాయులు రాఘవేందర్‌చారి, వసంతయ్య, రవిబాబు, గోపాల్, ఇందుమతి, కిరణ్మయి పాల్గొన్నారు.

షాబాద్ : మండలంలోని హైతాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెంబడించి దొంగిలించారు

వృద్ధురాలి నుంచి బంగారాన్ని తస్కరించిన మహిళలు

షాద్‌నగర్, జూన్ 16 : ఓ వృద్ధురాలిని వెంబడించి ఆమె సంచిలో ఉన్న బంగారాన్ని ఇద్దరు మహిళలు తస్కరించారు. ఈ ఘటన ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా, బాలానగర్ మండలంలోని సురారం గ్రామానికి చెందిన భారతమ్మ అనే వృద్ధురాలు తన మన వరాలి కోసం తులం బంగారాన్ని తన సంచిలో పెట్టుకొని షాద్‌నగర్ పట్టణానికి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన ఇద్దరు మహిళలు ఆమెను వెంబడించారు. అయితే పట్టణంలోని మహాదేవ్ లేడీస్ కార్నర్‌లో భారతమ్మ ఇతర వస్తువులను కొనేందుకు వెళ్లగా.. ఇదే అదునుగా భావించిన ఆ మహిళలు ఆమె సంచిలో ఉన్న తులం బంగారాన్ని తస్కరించి పారిపోయారు. లబోదిబోమంటూ షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు. కాగా చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్న మహిళల దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.

చేతబడి నెపంతో మహిళపై దాడి

రావిర్యాలలో ఘటన, పలువురిపై కేసు నమోదు

షాద్‌నగర్, జూన్ 16 : చేతబడి చేస్తుందనే అనుమానంతో ఓ మహిళను కొందరు చితకబాదిన ఘటన చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. పద్మమ్మది రావిర్యాల గ్రామం. ఆమె కొన్ని రోజులుగా గ్రామస్తులకు చేతబడి చేస్తున్నదని అనుమానం పెంచుకున్న కొందరు మహిళలు ఆదివారం చెట్టుకు కట్టేసి కొట్టి గాయపర్చారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు వైద్యంకోసం వికారాబాద్ జిల్లా, పరిగిలోని ఓ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామాన్ని సందర్శించి దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చేతబడి నెపంతో దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఆమనగల్లు, జూన్ 16: రెండు బైక్‌లు ఢీకొని ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడిన ఘటన ఆదివారం ఆమనగల్లులో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం రాగాయిపల్లి గ్రామానికి చెందిన రాయకంటి యాదగిరి అజిలాపూర్ గ్రామంలోని బొడ్రాయి ఉత్సవాలకు తన బావ సల్వాజీ యాదయ్య ఇంటికి వచ్చాడు. పండుగ ముగియడంతో ఆదివారం రాయకంటి యాదగిరిని తన బైక్‌పై సల్వాజి యాదయ్య రాఘాయిపల్లికి బయలుదేరాడు. అదే సమయంలో ఆమనగల్లు పట్టణానికి చెందిన లండం శివ తన బైక్‌పై జూనియర్ కళాశాల మైదానం నుంచి రోడ్డుపైకి వస్తున్నాడు. ఈ క్రమంలో సల్వాజి యాదయ్య రోడ్డుపైకి వస్తున్న లండం శివ బైక్‌ను ఢీకొట్టాడు. ఆమనగల్లు నుంచి కూర గాయాలు తీసుకొని ఎర్రబీక్యాతండాకు బైక్‌పై వెళ్తున్న ఇస్లావత్ రోజాను ఢీకొనగా, ఈ ప్రమాదంలో సల్వాజీ యాదయ్య(45) అక్కడికక్కడే మృతి చెందాడు. అదే బైక్‌పై వున్న రాయకంటి యాదగిరి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో మరో రెండు బైక్‌లపై ఉన్న లండం శివ, ఇస్లావత్ రోజా స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ యాదగిరిని వెల్దండ మండలంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. యాదయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడ్డ లండం శివ, రోజాలు ఆమనగల్లు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాల్‌రామ్ నాయక్ తెలిపారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

కడ్తాల్, జూన్ 16: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కష్టాలో ఉన్న వారిని ఆదుకోవడమే రాధాకృష్ణ ట్రస్టు లక్ష్యమని కడ్తాల్ జడ్పీటీసీ, ట్రస్టు వైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాలనీల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో రెండు రోజుల క్రితం మరణించిన బండి జయమ్మ, పోతుగళ్ల పద్మ కుటుంబ సభ్యులను నాయకులతో కలిసి పరామర్శించి బాధిత కుటుంబాలకు రాధాకృష్ణ ట్రస్టు తరుపున జడ్పీటీసీ ఐదు వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నర్సింహ, నాయకులు అంజి, శ్రీకాంత్, మహేశ్, వెంకటేశ్, శ్రీశైలం, జంగయ్య, శ్రీను, శివ పాల్గొన్నారు.